# విదేశీ విద్య స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 9 : విదేశాల్లో విద్య నభ్యసించే ఎస్సీ విద్యార్థుల నుంచి ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకుడు ఎం నాగైలేశ్వర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాల్లో పీజీ, పీహెచ్‌డీ చేసేందుకు ఉత్సాహం కనబరిచేవారు దరఖాస్తులు చేసుకోవచ్చని, ప్రతి ఏటా 125 మంది విద్యార్థులను ఎంపిక చేస్తున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే వారు ఈ ఏడాది ఏప్రిల్ 1 వరకు 35 ఏళ్ళకు మించరాదని, తల్లిదండ్రుల సంవత్సరాదాయం రూ.8 లక్షల లోపు మాత్రమే ఉండాలని, డిగ్రీలో 60 శాతానికి పైగా మార్కులు ఉండాలని సూచించారు. ఒక కుటుంబం నుంచి మొదటిసారి ఒకరికి మాత్రమే అవకాశం కల్పించనున్నట్లు, అదే ఏడాదిలో ఖాళీలున్నచో రెండో వారికి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించనున్నట్లు వెల్లడించారు. ఏడాదిలో రెండుసార్లు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించనుండగా, ఫిబ్రవరి నెల నుంచి 45 రోజుల పాటు, రెండోసారి సెప్టెంబర్ నెల నుంచి 45 రోజుల పాటు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఔత్సాహికులు www.nosmsje.gov.in ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాల కోసం 9704011827 నెంబర్‌లో సంప్రదించాలని చెప్పారు.

# నాభూమి నాకు రిజిస్ట్రేషన్ చేయండి

- తహసీల్దార్‌పై చర్యలు తీసుకోండి
- కరీంనగర్ కలెక్టరేట్‌లో ఓ రైతు వేడుకోలు
- బైరాయించేందుకు ప్రయత్నించడంతో బయటకు లాక్కెళ్లిన పోలీసులు

ప్రజావాణికి వచ్చిన బాధితుడు మొండయ్యను లాక్కొస్తున్న పోలీసులు

కరీంనగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 9 : లంచం తీసుకుని కబ్జాకాలం నుంచి తన పేరు తొలగించిన తహసీల్దార్‌పై చర్యలు తీసుకుని, తన భూమి తనకు రిజిస్ట్రేషన్ చేయాలని కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన ప్రజావాణిలో ఓ రైతు కలెక్టర్‌ను వేడుకున్నాడు. తనకు సత్వర న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఇక్కడే బైఠాయిస్తానంటూ హెచ్చరించడంతో పోలీసులు అతడిని బలవంతంగా బయటకు లాక్కెళ్ళారు. బాధితుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామానికి చెందిన పేద రైతు నేరెళ్ళ మొండయ్య 30 ఏళ్ళ క్రితం అదే గ్రామంలో బండారిపల్లి తిరుపతి నుంచి 20 గుంటల భూమి కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్నాడు. రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు డబ్బులు లేకపోవడంతో తాత్కాలికంగా బాండు పేపర్‌పై విక్రయ ఒప్పంద పత్రం రాసిచ్చాడు. ఆ తర్వాత ఆ భూమి విక్రయించినట్లుగా తిరుపతి తన సంబంధీకులకు రిజిస్ట్రేషన్ చేయడంతో మొండయ్య తహసీల్దార్, ఇతర రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశాడు. అయితే, సదరు అధికారులు స్పందించకపోగా ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసిన బండారిపల్లి తిరుపతికే తహసీల్దార్ మద్దతు తెలుపుతూ, తనను ఇష్టారీతిన దుర్భాషలాడుతున్నారని ఆరోపిస్తూ మొండయ్య సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేసేందుకు వచ్చాడు. కలెక్టర్‌కు ఆర్జీ అందజేశాడు. విచారించి చర్యలు తీసుకుంటామని చెప్పడంతో సంబంధిత అధికారిని పిలిపించాలని, లేకుంటే తాను ఆందోళనకు దిగుతానని రైతు స్పష్టం చేశాడు. దీంతో, పోలీసులు కల్పించుకుని రైతును బలవంతంగా ఆడిటోరియం నుంచి బయటకు లాక్కెళ్ళి, వివరాలు తెల్సుకున్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలంటూ సూచించడంతో రైతు వెనుదిరిగాడు.

# పోలీస్‌స్టేషన్ల అప్‌గ్రేడ్‌కు ప్రతిపాదనలు

- సిద్ధం చేసిన సీపీ
- ఇన్‌స్పెక్టర్ స్థాయికి కొత్తపల్లి.. రెండు విభాగాలుగా ట్రాఫిక్ పోలీసు స్టేషన్లు

రాంనగర్, సెప్టెంబర్ 9 : కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో నేరాల నమోదు, ప్రాంత పరిస్థితులకు అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలపై సీపీ అభిషేక్ మొహంతి ప్రత్యేక దృష్టి సారించారు. కొత్తగా ఏర్పడిన పోలీస్‌స్టేషన్లకు భవన నిర్మాణాలు, పట్టణ ప్రాంత పోలీస్‌స్టేషన్ల అప్‌గ్రేడ్, కొత్తగా ఏర్పాటు చేయాల్సిన పోలీస్‌స్టేషన్‌కు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. కరీంనగర్ మండలం నుంచి కొత్తగా ఏర్పాటైన కొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌కు సంబంధించి తాజా ప్రతిపాదనల్లో ఇన్‌స్పెక్టర్ స్థాయికి పెంచాలని ప్రతిపాదించారు. దీంతో పాటు నగరంలోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను రెండు విభాగాలు చేయాలని, జిల్లాలో రెండో డివిజన్ అయిన హుజూరాబాద్‌లో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ అవసరం ఉంటుందని ప్రతిపాదించారు. వీటన్నింటికీ పరిపాలనా పరమైన అనుమతులు తప్పనిసరికావడంతోపాటు ప్రభుత్వం కూడా ఆమోదించాల్సిన అవసరం ఉంది. అనుమతులు వస్తే కొత్తగా ఏర్పాటయ్యే మండలాల్లోనూ నూతన పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయడంతోపాటు గతంలో ఏర్పడిన మండలాల్లో ఉన్న పోలీస్‌స్టేషన్లకు భవన నిర్మాణాలు కూడా చేయాల్సి ఉంటుంది. అదే స్థాయిలో సిబ్బంది ఏర్పాటు కూడా అవసరం కావడం తప్పనిసరి. అయితే, తాజా పోలీసు నియమాకాల్లో ఇప్పటికే శిక్షణ పొందుతున్న కానిస్టేబుళ్లు మరికొన్ని రోజుల్లో విధుల్లో చేరనుండడంతో సిబ్బంది కొరత అధిగమించడంతోపాటు పోలీస్‌స్టేషన్లను కూడా అప్‌గ్రేడ్ చేయాలని ప్రతిపాదన చేశారు. ఇందులో భాగంగా కరీంనగర్ రూరల్ సర్కిల్ పరిధిలో నిర్వహిస్తున్న కొత్తపల్లి పోలీస్‌స్టేషన్ కూడా ఇన్‌స్పెక్టర్ స్థాయికి అప్‌గ్రేడ్ కానుంది. పాలనా పరమైన అనుమతులు రాకపోయినప్పటికీ అధికారుల కొరత లేనందున కొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేసి ఇన్‌స్పెక్టర్ స్థాయికి పెంచి కొనసాగించాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఈ క్రమంలో మరికొన్ని రోజుల్లో కొత్తపల్లి పోలీస్‌స్టేషన్ అప్‌గ్రేడ్ అయి కరీంనగర్ రూరల్ సర్కిల్‌లో ప్రత్యేక ప్రతిపత్తి గల స్టేషన్‌గా ఏర్పాటు కానుంది.

# జ్యోతిష్మతిలో 'స్మార్ట్ ఇండియా హ్యాక్‌డాన్'

తిమ్మాపూర్ రూరల్, సెప్టెంబర్ 9 : మండలంలోని జ్యోతిష్మతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (అటానమస్) కళాశాలలో స్మార్ట్ ఇండియా–2024 ఇంటర్నల్ హ్యాక్‌డాన్ కార్యక్రమాన్ని సోమవారం ఉత్సాహంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు మాట్లాడుతూ 'స్మార్ట్ ఇండియా హ్యాక్‌డాన్' విద్యార్థులు జీవితంలో ఎదుర్కొంటున్న కొన్ని ముఖ్యమైన సమస్యలను పరిష్కరించేందుకు ఒక ముఖ్యమైన వేదికగా ఉపయోగపడే దేశవ్యాప్త కార్యక్రమమని పేర్కొన్నారు.వాస్తవ ప్రపంచ సవాళ్లకు వినూత్న పరిష్కారాలను రూపొందించడానికి, ఆవిష్కరణలను ప్రదర్శించడానికి విద్యార్థులకు ఎస్ఐహెచ్ ఒక నిర్ణయాత్మక వేదికగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ, కరస్పాండెంట్ సుమిత్‌సాయి, ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ రావు, డీన్ అకాడమిక్స్ డాక్టర్ పీ కే వైశాలి, డాక్టర్ ఎన్ వెంకటేశ్వరన్, డాక్టర్ ఎం మణికందర్ పాల్గొన్నారు.




BLOCKBUSTER
నేడే చూడండి
GOAT
విమల్ 70 - బాలానగర్ 11.20,2.50,6.40,10.20
64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditioned
సంధ్య 70 ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
రాజధాని - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.30,6.15,9.30PM
జగదాంబ - ఘట్‌కేసర్ 2.50,10.15
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
అర్జున్ - కూకట్‌పల్లి 11.00,2.30,6.00,9.30
ప్రశాంత్ - సికింద్రాబాద్ 10.45,2.15,6.00,9.15
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి 7.30PM
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.45,6.30,9.45
తాళ్ళూరి - ఇసిఐఎల్ 11.00,2.15,6.00,9.15
ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘాట్ 2.25,9.30
SVC శ్రీలక్ష్మి - కర్నన్‌ఘాట్ 11.30,6.30
తారకరామ - కాచిగూడ 10.45,2.30,6.00,9.30
రామకృష్ణ - అబిడ్స్ 11.15,2.30,6.00,9.15
రాజ్యలక్ష్మి - ఉప్పల్ 10.45,2.15,5.45,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.15
జ్యోతి - ఆర్‌సి.పురం 10.45, 2.15,5.45,9.15
స్వప్న - కాటేదాన్ 11.00,2.15,5.55,9.00
శ్రీరమణ 70 - అంబర్‌పేట్ 10.45,2.15,5.45,9.15
లక్ష్మీకళామందిర్ - అల్వాల్ 11.15,2.30,6.15,9.30
లక్ష్మీ - శంషాబాద్ 11.15,2.30,6.00,9.00
సెన్సేషన్-భైరతాబాద్ 11.15,2.45,6.15,9.45
మిజేత - బోరబండ 11.00,2.30,6.00,9.30
వైజయంతి - నాచారం 10.45,2.00,5.45,9.00
సాయిరంగ - మియాపూర్ 10.45,5.45
VLS శ్రీదేవి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30
BR హైటెక్ - మాదాపూర్ 10.45,2.15
సూపర్ - బాలాపూర్ 11.00,2.15,6.00,9.15
అలంకార్ - లంగర్‌హౌజ్ 10.45,2.15,5.45,9.15
శెట్టి - చౌదరిగూడెం 11.00,2.30,6.00,9.30
శ్రీకృష్ణ - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
హిందీ వెర్షన్
ముక్తాగామకృష్ణ 35 - జిడ్చ్ 11.16,2.31,6.01,9.16
సాయిరాజ - ముషీరాబాద్ 11.00,2.30,6.00,9.30
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పీవీఆర్ - ఎర్రమంజిల్
PVR పీవీఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్-గచ్చిబౌలి
PVR PRISM మాల్-గచ్చిబౌలి
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX జి.ఎ.ఎం - మదీనాగూడ
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX పత్తనెక్సిస్ మాల్ - కవాడిగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
AMB ఎఎంబి - మౌలాలి
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME ప్రైమల్ - సనత్‌నగర్
MOVIETIME ప్లాటినమ్ - గచ్చి